క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలో 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాక్ హిల్స్ కాలనీ, ఎస్ఎల్ఎన్ స్వామి కాలనీ, సాయిశ్రీ కాలనీ, వీటీ కాలనీ, సూర్యనగర్ కాలనీ, తిరుమల నగర్ , మీర్బాగ్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కేతేపల్లి : కల్లుగీత పారిశ్రామిక సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం కేతేపల్లిలో ఎన్నుకున్నారు. బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో గెలిచిన 9 మంది డైరెక్టర్లతో గురువారం స్థానిక గీతకార్మిక సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడిగా అయితగోని సురేష్, ఉపాధ్యక్షుడిగా భీమనపల్లి వెంకన్న, కార్యదర్శిగా మారగోని లచ్చయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి ఎన్నికల అధికారి వంగూరి విజయ్‌కృష్ణ నియామక పత్రాలు అందజేశారు.

సమావేశం వాయిదా

కట్టంగూర్ : మండలకేంద్రంలోని గురువారం ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అధ్యక్షతన జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. ఎంపీపీ ఆదేశాల మేరకు సమావేశాన్ని వాయిదా వేస్తూ ఎంపీడీఓ పోరెళ్ల సునిత ప్రకటించారు.

కుర్చీలు బహూకరణ

చిట్యాల : మండలంలోని వనిపాకల అంగన్‌వాడీ కేంద్రానికి ఆ గ్రామానికి చెందిన మేడి గోవర్ధన్ తన తల్లిదండ్రులు మేడి రాములమ్మ -రాములు జ్ఞాపకార్థం ఆరు కుర్చీలను గురువారం బహూకరించారు. అంగన్‌వాడీ టీచర్ మేడి జానమ్మ, ఆయా పార్వతమ్మ, బీఆర్ఎస్ నాయకుడు మేడి నర్సింహ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

మునుగోడు : మునుగోడులో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని డీఈఓ భిక్షపతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సెల్ ఫోన్లను పరీక్ష కేంద్రాలకు తీసుకురావొద్దని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

వీఓఏల సమ్మె నోటీసు

కేతేపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వీఓఏలు గురువారం కేతేపల్లిలోని ఐకేపీ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. కార్యాక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు కె.సుమీల, మరియరోజా, బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

బలగం సినిమా ప్రదర్శన

మర్రిగూడ : మండల పరిధిలోని కుదభాక్షపల్లి, వట్టిపల్లి గ్రామాల్లో జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, సర్పంచ్ కల్లు స్వాతినవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బలగం చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంబోతు సుధాకర్‌నాయక్, పందుల పాండుగౌడ్, కొంపెల్లి నాగరాజు, పందుల కృష్ణ, శివ, లింగస్వామి, విఘ్నేష్, రవి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

చండూరు : చండూరు పట్టణంలో సోమవారం వీచిన ఈదురు గాలులకు రేకులు ఎగిరిపోయి, మగ్గాలు నూలు నష్టపోయిన అంగడిపేట రాజీవ్ కాలనీకి చెందిన తిరందాసు వెంకటేశం కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ చండూరు తహసీల్దార్‌కు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి మురళీధర్ వినతిపత్రం అందించారు. ఆయన వెంట జెల్రిపోతుల ధనంజయ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ జూలూరు శ్రీనివాసులు, నర్సింగ్‌బట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జెల్లా నరసింహ, కర్నాటి వెంకటేశం ఉన్నారు.

ప్రాజెక్టు తూము పరిశీలన

శాలిగౌరారం : శాలిగౌరారం ప్రాజెక్టు కుడి తూము షట్టర్ దెబ్బతిని నీరు వృథాగా పారుతుండడంతో నీటిపారుదల శాఖ ఏఈ అమర్ కుమార్ గురువారం పరిశీలించారు. ఏఈ వెంట చామల వెంకటరమణారెడ్డి ఎ ఉన్నారు.

పీహెచ్‌సీ భవనం..

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 15వ ఫైనాన్స్ నిధులు రూ.1.5 కోట్లతో నిర్మిస్తున్న భవనం పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఈఈ దయాకర్ రెడ్డి, ఏఈ భాస్కర్‌రెడ్డి, లక్ష్మయ్యలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ విష్ణువర్ధన్, ఏఈ శంకర్‌బాబు ఉన్నారు.

ప్రచార కరపత్రాలు విడుదల

చిట్యాల : యువ సంఘర్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాణి రుద్రమదేవి శౌర్య సాధన క్యాంపులో భాగంగా కరాటే, మెడిటేషన్ శిక్షణకు సంబంధించిన ప్రచార కరపత్రాలను గురువారం పెద్దకాపర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లో సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ అనుమోజు రామాచారి విడుదల చేశారు. ఎంపీటీసీ ముద్దసాని సీతారమణారెడ్డి, ఉప సర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ

కనగల్ : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఆరూరి జానయ్య ఆధ్వర్యంలో భారతీయ ప్రమాణాల సంస్థ హైదరాబాద్ వారు వస్తువుల నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. భారతీయ ప్రమాణాల సంస్థ అధికారులు ఏఎస్ఎస్పీ శాస్త్రి, రాకేష్, సుహాసిని ప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర


నల్లగొండలో హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


మునుగోడులో హనుమాన్ యాత్ర ర్యాలీని ప్రారంభిస్తున్న గ్రామస్తులు

రామగిరి(నల్లగొండ) : హనుమాన్ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలో వీర హనుమాన్ విజయయాత్రను గురువారం శోభాయమానంగా నిర్వహించారు. పట్టణంలోని పాతబస్తీ మాధవనగర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఎస్పీ అపూర్వరావు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జెండా ఊపి హనుమాన్ విజయయాత్ర ర్యాలీని ప్రారంభించారు. అదే విధంగా మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, పిల్లి రామరాజుయాదవ్, బండారు ప్రసాద్, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి పూజలు నిర్వహించారు. హనుమాన్ భక్తులు పాతబస్తీ నుంచి గడియారం సెంటర్, శివాజీనగర్, హైదరాబాద్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

శ్రీ అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి : హనుమాన్ జయంతి సందర్భంగా నార్కట్‌పల్లిలోని యతిరాజగిరిపై వెలిసిన శ్రీ అభయాంజనేయస్వామి స్వామికి గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేకం, చాలీసా పారాయణం, ఆకు పూజలు నిర్వహించారు. సామీరి పంచానని దివ్య పీఠం వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ధార్మిక సంస్థల పెద్దలు, భక్తులు తదితరులున్నారు.

నాంపల్లి : హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం మల్లపురాజుపల్లి, నాంపల్లి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, నాంపల్లి సతీష్, వడ్డకొండ రమేష్, శ్రీశైలం, గిరి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు పందుల రాములుగౌడ్-రాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. సర్పంచ్ నల్ల యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, పిట్టల శ్రీనివాస్, పందుల యాదయ్య, చెరుకు శ్రీరాములు, వెంకటంపేట శేఖర్, పగడాల రఘు, వట్టికోటి శేఖర్, సిలివేరు రఘు, పిట్టల పాండు, మామిడి పరుశురామ్, ఎడ్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం మునుగోడులో భారీ ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ ఫ్లెక్సీని ట్రాక్టర్‌పై ఏర్పాటుచేసి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మునుగోడు కోఆప్షన్ సభ్యుడు పాలకూరి నర్సింహగౌడ్, వేదాతం గోపినాథ్, బొడ్డు నాగరాజుగౌడ్, బంటు జనార్దన్, సంగపాక రాంబాబు, పుల్కరం సైదులు, బొల్గూరి కృష్ణ, సైదులు, శ్రీశైలం పాల్గొన్నారు.

‘ఆరోగ్య మహిళ’ను సద్వినియోగం చేసుకోవాలి


మహిళకు కళ్లజోడు పెడుతున్న ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ టౌన్ : మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళా జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్య సేవలు పొందాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అనిమళ్ల కొండల్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చు, బీఆర్ఎస్ నేత చీర పంకజ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దృష్టిలోప నివారణకే కంటి వెలుగు

నల్లగొండ టూటౌన్ : ప్రజలకు దృష్టి లోపాన్ని నివారించడం కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ మారగోని నవీన్‌కుమార్‌గౌడ్, పంకజ్ యాదవ్ పాల్గొన్నారు.

యువత సంపూర్ణ సహకారం అందించాలి

నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు యువత సంపూర్ణ సహకారం అందించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ యువజన విభాగం ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండలో రూ.73 కోట్లతో ఐటీ హబ్, రూ.110 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.36 కోట్లతో ఎస్సీ కళాశాలను అత్యాధునికంగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొత్తం రూ.1500 కోట్లతో నల్లగొండ పట్టణాన్ని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్,ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రావు, శే ఖ ర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎడ్ల శ్రీని వాస్‌యాదవ్, గోగుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ సూత్రధారి బండి సంజయ్

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


నార్కట్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేపరు లీకేజీలకు ప్రధాన సూత్రధారి అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం నార్కట్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పెద్దల ఆదేశాల మేరకు 10వ తరగతి పరీక్ష పేపర్లను బండి సంజయ్ లీకేజీ చేశారని ఆరోపించారు. పేపరు లీకేజీ చేసిన ప్రశాంత్ అనే వ్యక్తి బీజేపీ క్రియాశీలక సభ్యుడని పేర్కొన్నారు. పేపరు లీకేజీకి కారణమైన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి, నరేందర్ రెడ్డి, కట్టంగూర్ జెడ్పీటీసీ బలరాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, వైస్ చైర్మన్ కొండూరు శంకర్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునిత, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య, ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, పంచాయతీ కార్యదర్శి సిద్ధి వీరసోమయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, వైద్యాధికారి కిరణ్‌కుమార్, ఏఎన్ఎం పద్మ పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

వెలిమినేడు గ్రామ శివారులో గల శ్రీ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునిత, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, వెలిమినేడు బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం పాల్గొన్నారు.

ఓటర్లను సమన్వయం చేసుకోవాలి

నకిరేకల్ : రానున్న ఎన్నికల్లో ప్రతి బూత్‌లో ఓటర్లను సమన్వయం చేసుకోవాలని బూత్ జోడో యూత్ జోడో తెలంగాణ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ కార్యకర్తలకు సూచించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన యూత్ కాంగ్రెస్ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా జలందర్‌రెడ్డి, నాయకులు జటంగి వెంకటనర్సయ్య, బొంబాయి శ్రీను, మాచర్ల శ్రీను, వంటెపాక తిరుమలేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

చండూరు : మండల పరిధిలోని ఉడతలపల్లి, కోటయ్యగూడెం, కస్తాల గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న వరి చేలను వ్యవసాయ సంచాలకుడు ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి పి మల్లేష్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంటలు దెబ్బతిన్న రైతుల వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. ఏఈఓలు శ్రీలేఖ, అనూష, నిఖిల్‌కుమార్, ఉతలపల్లి గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కావలి ప్రసాద్, శివకుమార్, బి శ్రీను, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సైకిల్ అందజేత

చిట్యాల : మండలంలోని ఏపూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి(2021–22 విద్యా సంవత్సరం)లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని తాటి మహాలక్ష్మికి ఆ గ్రామానికి చెందిన గుమ్మి జంగమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారులు నర్సిరెడ్డి, రంగారెడ్డి రూ.6 వేల విలువ గల సైకిల్‌ను గురువారం అందజేశారు. సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్‌గౌడ్, ఉప సర్పంచ్ సుర్వి లింగస్వామి, ఎస్ఎంసీ చైర్మన్ ఎరసాని లింగస్వామి, హెచ్ఎం సుధాకర్ రెడ్డి, సోమగాని సైదులు, మాజీ సర్పంచ్ సరోజన రవీందర్, సులోచన రాంరెడ్డి పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణ మహోత్సవం


కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు

కనగల్ : మండల పరిధిలోని బుడుమర్లపల్లి గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం, హనుమాన్ యజ్ఞాన్ని బుధవారం వేదమంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన డీలర్ పర్సనబోయిన ఈదయ్య-అరుణ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారింగు పార్వతమ్మజానయ్యగౌడ్, ఎంపీటీసీ యేరెడ్ల సరస్వతిసుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మామిడాల శివ, శ్రీధర్, బొడ్డుపల్లి శ్రీను, మారయ్య, బొంత శ్రీను, మామిడాల నర్సింహ, పాండు, కందుల రమేష్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నల్లగొండ టూటౌన్ : స్థానిక 5వ వార్డు కౌన్సిలర్ పున్న గణేశ్ జన్మదినం సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం ఆయన ఆత్మీయులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పున్న గణేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జానయ్య, రామకృష్ణారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మమ్మ

శాలిగౌరారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ గంట లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం ప్రధాన సమస్యలు చర్చించకుండానే సాదాసీదాగా సాగింది. సమావేశానికి సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకాకపోగా కనీసం ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను కూడా సమావేశానికి అందించకపోవడం గమనార్హం. ఆయా శాఖల తరపున కిందిస్థాయి ఉద్యోగులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రధాన సమస్యలు చర్చించే సమయంలో ఆయా శాఖలకు సంబంధించిన మండల అధికారులు సమావేశంలో లేకపోవడంతో ప్రధాన సమస్యలు చర్చకు రాలేదు. మండలంలో యాసంగి వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతుండడంతో త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావడంలేదని, వేసవికాలం ప్రారంభం కావడంతో ప్రజలకు తాగునీటిని ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. గ్రామపంచాయతీలకు ఏడు నెలలుగా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో గ్రామపంచాయతీల నిర్వహణ భారంగా మారిందని, దీంతో అప్పులు చేసి పనులు చేపట్టి ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని సర్పంచ్‌లు సమావేశంలో వాపోయారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

చండూరు(గట్టుప్పల) : అంతంపేట గ్రామంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, అవిసెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. గురువారం గట్టుప్పల మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకదారుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించారు. జెల్రిపోతుల ధనంజయ గౌడ్, అంతపేట సొసైటీ అధ్యక్షుడు దాసరి రమేష్, సురిగి రాఘవేందర్, యాదయ్య, సైదులు, శివయ్య, భిక్షమయ్య, లక్ష్మయ్య, దోమల అంజయ్య, దండిగా సోమయ్య, మల్లయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘాల ర్యాలీ

నకిరేకల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్‌లో గురువారం రజక సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్రీ సంఘం అధ్యక్షుడు చెరుకు యాదగిరి, యాసారపు వెంకన్న, యాసారపు అంతయ్య, పగిళ్ల వెంకన్న, యాసారపు శ్రీను, యాసారపు చిన నాగయ్య, ఊర శంకర్, చింతల వెంకన్న, వెంకటమ్మ, పార్వతమ్మ, రాంబాయి పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి


నల్లగొండలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

చిట్యాల : పదో తరగతి పేపర్ లీకేజీ విషయంలో అరెస్టయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. చిట్యాలలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బండి సంజయ్ సెల్‌ఫోన్ లభిస్తే అన్ని విషయాలు బయటికి వస్తాయన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ రాజకీయం చేయడం తగదన్నారు. ఆయన వెంట సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, జిట్ట సరోజ, నారబోయిన శ్రీనివాసులు, రాజయ్య, రాములు ఉన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

నల్లగొండ టూటౌన్ : పేపర్ లీకేజీకి పాల్పడి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని ఆరోపిస్తూ బీఆర్ఎస్వీ నాయకులు గురువారం ఎన్జీ కళాశాల వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, నోముల శంకర్‌యాదవ్, అరవింద్, క్రాంతికుమార్, గంట కిరణ్, నాగరాజు, కోటేశ్వర్‌రావు, సతీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : పదో తరగతి పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ నాయకులు గురువారం కేతేపల్లిలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు వంటల చేతన్, వంటెపాక కళ్యాణ్, మధు, సాయి, శివ, గంగరాజు, మల్లేష్, గణేష్, రాకేష్ పాల్గొన్నారు.

కొనుగోళ్లు ప్రారంభించాలి

నకిరేకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నకిరేకల్‌లోని నిమ్మ మార్కెట్ వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్, నాయకులు కంపసాటి శ్రీనివాస్, యూసఫ్, బీరవోలు ఉపేందర్ రెడ్డి, ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్‌లో తహసీల్దార్ ప్రసాద్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల, మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్‌రంగారెడ్డి, మర్రి వెంకటయ్య, నాయకులు యానాల కృష్ణారెడ్డి, లక్ష్మీ, స్వరూప, శ్రీనివాస్, పుష్ప, రాములు, యాదయ్య తదితరులు ఉన్నారు.

‘ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం’

మర్రిగూడ : మునుగోడు ఉప ఎన్నికలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆందోజు శంకరాచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీని ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ సీహెచ్‌సీలో సరిపడా వైద్యులను నియమించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా ఈసీ మెంబర్ పల్లేటి రవీందర్, గంద్ర నాగేంద్రబాబు, మండల అధ్యక్షుడు గిరి నర్సిహ, ప్రధాన కార్యదర్శి పంతంగి యాదగిరిగౌడ్, గ్యార వెంకటేష్, నారపాక సైదులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

రామగిరి(నల్లగొండ) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు మంజూరు చేయాలని తిప్పర్తి మండలంలోని సర్పంచ్‌లు గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరం నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు నిలిచిపోయాయన్నారు. నిధులు విడుదల చేయని పక్షంలో రాజీనామా చేయడానికి కూడా వెనుకాడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రొట్టెల రమేష్, సర్పంచ్‌లు నాగయ్య, సతీష్, కోన జానయ్య, బి. పురుషోత్తం, మర్రి యాదగిరి, పి.ఆదిలక్ష్మి, సిరిగిరి పద్మ వెంకట్‌రెడ్డి,జానమ్మ, వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్, పరశురాములు, రామలింగయ్యలు తదితరులు పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరికి గాయాలు

నాంపల్లి : నాంపల్లి గ్రామ శివారులో రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలు..పెద్దాపురం గ్రామం నుంచి వస్తున్న బైక్, నాంపల్లి నుంచి పెద్దాపురం వైపునకు వెళ్తున్న బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరికి కాలు, మరొకరికి చేతులు విరిగాయి. ఈ ప్రమాదంపై స్థానిక ఎస్‌ఐ నాగరాజును వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం


నల్లగొండ : జెండా ఎగురవేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి


చిట్యాల : కండువా కప్పుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు

నల్లగొండ టూటౌన్ : బీజేపీ పాలనలోనే ప్రజలకు సుపరిపాలన సాధ్యమని ఈ 9 సంవత్సరాల్లో రుజువైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డి పార్టీ జెండా ఎగుర వేసి మాట్లాడారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలందరు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతా సాంబమూర్తి, రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, గోలి మధుసూదన్‌రెడ్డి, పల్లెబోయిన శ్యామ్‌సుందర్, వీరెల్లి చంద్రశేఖర్, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, దాసోజు యాదగిరాచారి పాల్గొన్నారు.

నిరుద్యోగులను ముంచుతున్న సీఎం

నల్లగొండ రూరల్ : నిరుద్యోగులను సీఎం కేసీఆర్ నిండా ముంచుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నల్లగొండ మండలంలోని మేళ్లదుప్పలపల్లిలో బీజేపీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ అధికార ప్రతినిధి బోగరి అనిల్ కుమార్, మండల కార్యదర్శి నర్సింహ, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, యాదవరెడ్డి, భిక్షం , సునిల్ పాల్గొన్నారు.

48వ వార్డులో ...

నల్లగొండ టూటౌన్ : బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని 48వ వార్డులో బీట్ మార్కెట్ వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, నూకల వెంకట్‌నారాయణరెడ్డి, పోతెపాక సాంబయ్య, చర్లపల్లి గణేశ్, గుర్రం వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ ఎదుగుదల ఓర్వలేకనే కేసులు

చండూరు : రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ నేతలపై కేసులు పెడుతోందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చండూరు మండలం పుల్లెంల, గట్టుప్పల్ మండల కేంద్రంలో పార్టీ జెండాలను ఆయన ఎగురవేసిన అనంతరం మాట్లాడారు. నామని జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో గురువారం బీజేపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు చేపూరి రవీందర్, శ్రీనివాస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా నకిరేకల్‌లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. పోతెపాక సాంబయ్య, మండల, పట్టణ అధ్యక్షులు యానాల శ్రీనివాస్‌రెడ్డి, పల్స శ్రీనుగౌడ్, నాయకులు మండల వెంకన్న, జిల్లా దాకయ్య, బుడిగె సైదులు, చెవుగోని నాగయ్య, పుట్ట వెంకన్న, పసూనురి సైదులు, రాములు, కొల్లు శివశంకర్, తాటి కొండ రామ్మూర్తి, మైల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాల, పెద్దకాపర్తి, సుంకెనెపల్లి, ఎలికట్టె, వెలిమినేడు గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లపు బుద్ధుడు, మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు చెన్నోజు సాయికిరణ్‌చారి, కోళ్ళ స్వామి, గంజి గోవర్ధన్, కన్నెబోయిన మహాలింగం, చికిలంమెట్ల అశోక్, జిట్ట కృష్ణ, నాగచారి, మోర ధనంజయ, మర్రి వెంకట్‌రెడ్డి, తెల్సూరి నర్సింహ, బాతరాజు గణేశ్, మహేష్, వెంకటేష్, ఆవుల లింగస్వామి, మదన్‌మోహన్, నవీన్‌రెడ్డి, నాగరాజు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ గెలుపును అడ్డుకోలేరు

బీజేపీ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వచ్చే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ గెలుపును ఎవరు అడ్డుకోలేరని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుండ్రాంపల్లి గ్రామంలో గురువారం పార్టీ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. శేపూరి రవీందర్, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, మండల ప్రధానకార్యదర్శి బొడిగె లక్ష్మయ్యగౌడ్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ వాసుదేవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యుడు మాస శ్రీనివాస్, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ గరిషె రవికాంత్, బూత్ అధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశం, రాచకొండ నరేష్, గరిషె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము రమేశ్ జెండా ఎగురవేశారు. అల్లె రాములు, తుల వెంకటేశ్వర్లు, బోడ రాజు, కొప్పుల నర్సింహ, తోట యాదగిరి, మాదగోని కిష్టయ్య, అయితగోని గణేశ్, తోట వినోద్, చాడ శ్యామ్‌సుందర్‌రెడ్డి, గిరగాని యాదగిరి, గుత్త వెంకట్‌రెడ్డి, నాగరాజు, పుల్లూరి రాజు, ఈర్ల సైదులు, సయ్యద్ పాల్గొన్నారు.


మునుగోడు : జెండా ఎగురవేస్తున్న భిక్షంగౌడ్

కనగల్ : బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంతోపాటు పానుగోడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పానుగోడులో బీజేపీ మండల అధ్యక్షుడు పులకరం భిక్షం జెండా ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. రాంబాబు గౌడ్, వినోద్, తలారి కిరణ్, కట్ట అశోక్, హరిబాబు, నిమ్మల సత్యనారాయణ, మెరుగు వెంకటేశం, దిలీప్, కుమార్ పాల్గొన్నారు.

మునుగోడు : రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలు అభివృద్ధి చెందుతారని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మునుగోడులోని బీజేపీ క్యాంపు కార్యాలయం ఎదుట పార్టీ జెండాను ఆయన ఎగురవేసి మాట్లాడారు. బూడిద లింగయ్యయాదవ్, పాలకూరి యాదయ్య గౌడ్, బొడిగె అశోక్‌గౌడ్, సర్పంచ్‌లు జక్కలి శ్రీను, వెంకన్నయాదవ్, నడిపల్లి యాదగిరి, తాటికొండ సంతోషసైదులు, నాయకులు బోయ సురేష్, దుబ్బ జెల్లయ్య, ప్రకాష్ పాల్గొన్నారు.

నాంపల్లి : బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి పార్టీ జెండా ఎగురవేశారు. పూల వెంకటయ్య, పోగుల వెంకట్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, డైరెక్టర్లు తిరుమణి సత్యనారాయణ, ఎరెడ్ల వెంకట్‌రెడ్డి, నాయకులు పోచంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజు, యాదగిరి, వడ్లకొండ రమేష్, మారెపాకుల రాములు, మల్లేష్, శంకర్‌నాయక్, నాగరాజు, కోట నర్సింహ తదితరులు ఉన్నారు.

మర్రిగూడ : బీజేపీ ఆవిర్భావ వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, పిట్టల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, జిల్లా కిశోర్, చిలివేరు దేవేందర్, పరుశురామ్, వేనేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.